గోదావరి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ధర్మపురి, నవంబర్ 30: గోదావరి పరిరక్షణ, గోసంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని గోదావరి మహా హారతి ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ జాతీయ నాయకుడు పోల్సాని మురళీధర్‌రావు పేర్కొన్నారు. గోదావరి మహా హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీలంకకు చెందిన అద్వైత పీఠాధిపతి అతిధేశ్వరానంద పర్వత స్వామి సమక్షంలో శనివారం ధర్మపురి వద్ద నదీమాతల్లికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి ఇచ్చారు. అంతకు ముందు మురళీధర్ రావు కుటుంబసమేతంగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో గోదావరి మహా హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కోకన్వీనర్ దామెర రాంసుధాకర్‌రావు, జిల్లా కన్వీనర్ వీరగోపాల్‌రావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Erpula Jayaprada D/o. Erpula Yellaiah, (before marriage) H.No: 2-6-24, Sanjeevaiah Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla. my Name was changed to DASARI SANJANA, W/o. DASARI PRAVEEN KUMAR (after marriage) NTK-000

★Manchala Vidya D/o. Manchala Anjaiah (before marriage) H.No: 12-10-98, Pragathi nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla. my Name was changed to CHIDURA LAVANYA, W/o. RAM PRASAD (after marriage) NTK-0000

★Guguloth Gadhar S/o. Vittal, my wife Name Guguloth Padma (old name) H.No: 5-116/5, Badi Thanda, mandal Rudrangi, Rajanna Sircilla Dist. my wife Name was changed to GUGULOTH RAJITHA New Name) NTK-0000

BUSINESS OFFER

★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356. NT-339341-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గురుకులాల నిర్వహణలో సర్కారు విఫలం

- విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడం నేరమా
- కేసీఆర్ పాలనలో ఆదర్శంగా గురుకులాలు
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

గురుకుల పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత, బీఆర్ఎస్ నాయకులు

రాయికల్, నవంబర్ 30: గురుకులాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. బీఆర్ఎస్ గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రాయికల్ మండలం అల్లీపూర్ లోని బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్లగా, సిబ్బంది గేట్‌కు తాళం వేసి లోపలికి రాకుండా అడ్డుకున్నారు. దీంతో జడ్పీ మాజీ చైర్‌పర్సన్‌తో పాటు నాయకులు పాఠశాల గేట్ ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం లోపలికి వెళ్లి పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు, సదుపాయాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, విద్యార్థుల బాగోగులు తెలుసుకునేందుకు వెళ్తే గురుకులాల్లోకి అనుమతించడం లేదన్నారు. విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడం నేరమా అని ప్రశ్నించారు.? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలల్లో 36 మంది విద్యార్థులు మృతిచెందారని, సుమారు 500 మంది కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. 36 మంది విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకుల విద్యా వ్యవస్థను రేవంత్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కేసీఆర్ పాలనలో గురుకులాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు ఒక్కో విద్యార్థిపై లక్షా 20 వేలు ఖర్చుచేసి ఉన్నత విద్యనందించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, మహిళా అధ్యక్షురాలు స్పందన-సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు, రాయికల్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేశ్, మాజీ సర్పంచులు నీరటి శ్రీను, కొంపెల్లి రాజమౌళి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, నాయకులు మోర వెంకటేశ్వర్లు, అనుమల్ల మహేశ్, కంటే గంగారాం, చాంద్ పాషా, జగదీశ్, సంజీవ్, ముదం శ్రీను, జలపతిరెడ్డి, రాజారెడ్డి, ఆశాలు, బలరాం, రెండ్ల రాజం, బక్కన్న, శ్రీను, రాజం, చంద్రా గౌడ్, మల్లయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్ మిత్రుల ఔదార్యం

ధర్మపురి, నవంబర్30: బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలిక (9)కు ఆర్థిక సాయం అందించి ఫేస్‌బుక్ మిత్రులు ఔదార్యం చూపారు. ఆమె వైద్య ఖర్చులకు రూ.1.26లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా కు చెందిన గడేవార్ గజానన్ ఓ ప్రైవేట్ సంస్థలో చిరు ఉద్యోగం చేసుకుంటూ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అయితే తన 9ఏళ్ల కూతురు జాగృతి కొన్ని నెలల నుంచి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నది. వైద్య ఖర్చుల కోసం గజానన్ తనకున్న కొద్దిపాటి స్థలాన్ని సైతం అమ్ముకున్నాడు. అయినప్పటికీ వైద్యం చేయించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, విషయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేనికుంట రమేశ్ స్పందించాడు. జాగృతి ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ మిత్రులు ఆదుకోవాలని గజానన్ గత నెల నవంబర్ 3న ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు. ఈ పోస్టుకు స్పందించిన పలువురు జాగృతి తండ్రి ఖాతాలో రూ.1.26లక్షలు జమ చేశారు. ఈ మేరకు బాలిక వైద్యఖర్చుల కోసం శనివారం మంచిర్యాల ఎస్‌బీఐ మేనేజర్ శ్రీకాంత్ చేతుల మీదుగా బాలిక తండ్రి గజానన్‌కు నగదును అందజేశారు. దాతలకు బాలిక కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా...

జగిత్యాల, నవంబర్ 30: విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమీర్, అక్రమ్ మాలిక్ మండిపడ్డారు. విద్యారంగాన్ని విస్మరిస్తున్న తెలంగాణ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నితీన్, మంద రాకేశ్, వేణు, నరేశ్, ప్రణయ్, అరుణ్, సోహిల్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వాసికి డాక్టరేట్

జగిత్యాల/జగిత్యాల టౌన్, నవంబర్ 30: జగిత్యాల పట్టణానికి చెందిన బొద్దున జమున గణిత విభాగంలో 'బయో కన్వర్షన్ ఇన్ పోరస్ స్క్వేర్ క్యావిటి కంటైన్ గ్రయో టాపిక్ మైక్రో ఆర్గనైజిమ్ అండ్ నానో ఫ్లూయిడ్' అంశంలో పరిశోధనలు పూర్తి చేశారు. కాగా, విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీలో శనివారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, అసోసియేట్ వీసీ పార్థసారథి చేతుల మీదుగా జమున డాక్టరేట్ అందుకున్నారు. జమునను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలి

కోరుట్ల, నవంబర్ 30: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పట్టణ ప్రభుత్వ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె వైద్య సిబ్బందితో కలిసి కరపత్రాలు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఇక్కడ దవాఖాన వైద్యులు, సిబ్బంది, తదితరులున్నారు.

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, నవంబర్ 30: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1886, గరిష్ఠ ధర రూ. 2333 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 రకం వరి ధాన్యం రూ. 2159-2235, జేఎస్ఆర్ రూ. 2250-2851 పలికినట్లు వివరించారు.

ఆలయ కమిటీ అధ్యక్షుడిగా రాజేశ్

కోరుట్ల రూరల్, నవంబర్ 30: వెంకటాపూర్ గ్రామ శివారులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీని శనివారం నియమించారు. అధ్యక్షుడిగా కట్కం రాజేశ్, కార్యవర్గ సభ్యులుగా పిట్టల రమేశ్, ద్యాగ రాజిరెడ్డి, పోతుగంటి రాజేశంగౌడ్, బర్కం గంగలక్ష్మి, నూత్‌పెల్లి మధు, గండ్ర వెంకటగోపాల్ నియమితులయ్యారు. ఆలయ కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు నియామక పత్రాలు అందజేశారు. నాయకులు కృష్ణారావు, రాజం పాల్గొన్నారు.

జిల్లాకు 50 మంది కానిస్టేబుళ్లు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 30: ట్రైనింగ్ పూర్తి చేసుకున్న 50 మంది కానిస్టేబుళ్లను రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు కేటాయించింది. ఈ క్రమంలో వారిని ఆయా పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, వారిలో 16 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు.

భోజన నాణ్యత లోపానికి ప్రభుత్వ విధానాలే కారణం

కోరుట్ల, నవంబర్ 30: మధ్యాహ్న భోజన నాణ్యత లోపానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మండిపడ్డారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యా వనరుల కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇక్కడ మధ్యాహ్న భోజన కార్మికులు పద్మక్క, సాయమ్మ, భాగ్య, జమున, రాజు, చంద్రకళ, సఫియా బేగం, లక్ష్మి తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జగిత్యాల రూరల్, నవంబర్ 30: రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతిచెందిన ఘటన లక్ష్మీపూర్ శివారులో చోటుచేసుకున్నది. జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నలువాల భగత్ (27)కు జగిత్యాలలోని గాంధీనగర్‌కు చెందిన మధుమితతో ఎనిమిది నెలల క్రితం వివాహమైంది. మధుమిత గర్భవతి కాగా, తల్లిగారింటికి వెళ్లింది. తన భార్యను చూడడానికి శుక్రవారం రాత్రి లక్ష్మీపూర్ నుంచి గాంధీనగర్‌కు భగత్ ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. లక్ష్మీపూర్ శివారులోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భగత్ భార్య శనివారం ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలి

సారంగాపూర్/కోరుట్ల రూరల్/రాయికల్, నవంబర్ 30: సారంగాపూర్ మండలం రేచపల్లిలోని దళితవాడలో అధికారులు శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ రావు, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్, మాజీ ప్రజాప్రతినిధులు ఎడమల జయలక్ష్మారెడ్డి, ఎండీ ఇబ్రహీం, బూర మహేశ్, చంటి గంగన్న, శంకర్, రంజిత్ పాల్గొన్నారు. కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో ఏఈవో గంగుల నరేశం, ఎస్ఐ రాంచంద్రం, ఆర్ఐ సమీర్, కార్యదర్శి ప్రదీప్, నాయకులు గుగ్గిల్ల సురేశ్‌గౌడ్, ముక్కెర లింబాద్రి, గోపు ప్రశాంత్, రాయికల్ మండలం సింగరావుపేటలో తహసీల్దార్ ఖయ్యూం, ఆర్ఐ దేవదాస్, పంచాయతీ కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం చింతకుంటలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కార్యదర్శి దివ్య జ్యోత్స్న కారోబార్ రాజం, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

కోరుట్ల రూరల్, నవంబర్ 30: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ ఇట్యాల కిషన్ సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ప్రత్యేకాధికారులతో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో కృపాకర్, ఏఈవో గంగుల నరేశం, మండల నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

కోరుట్ల, నవంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాడిగె మహేశ్, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు కలాల సాయిచంద్ డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, రూ. 7500 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇక్కడ నాయకులు గోనెల రాజశేఖర్, నవీన్, కంటం శ్రీనివాస్, దమ్ము సంతోష్ రెడ్డి, రాగంశెట్టి సాయికృష్ణ, ఎడపల్లి సాయికుమార్, చింటూ, అజయ్ ఉన్నారు.

తల్లిని కొడుకులకు అప్పగించిన అధికారులు

జగిత్యాల, నవంబర్ 30: జిల్లా కేంద్రానికి చెందిన అలకొండ రాజవ్వ వద్ద ఉన్న డబ్బులను కొడుకు తీసుకుని ఇంట్లోంచి బయటకు వెళ్లగొట్టాడు. దీంతో ఆమె మోతే శ్మశాన వాటికలో తలదాచుకోగా, జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్ ఆదేశాల మేరకు సఖీ సెంటర్ సిబ్బంది వెళ్లి తీసుకువచ్చి సఖీ సెంటర్‌లో వసతి కల్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో చేర్పించి ఈ విషయాన్ని ఆర్డీవో పులి మధుసూదన్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం ఆయన రాజవ్వ కొడుకులను పిలిచి సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం రాజవ్వను కొడుకులు శ్రీను, గోపాల్‌కు సఖీ అడ్మిన్ లావణ్య, సిబ్బంది అప్పగించారు.

పాఠశాలల సందర్శన

జగిత్యాల టౌన్, నవంబర్ 30: జగిత్యాల మండలం గోపాలరావుపేటలోని ప్రాథమిక పాఠశాల భవనాలను అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, డీఈవో కే రాము శనివారం పరిశీలించారు. పాఠశాలలో పనులు త్వరగా పూర్తి చేసి, జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లో గల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను షిఫ్ట్ చేయడానికి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 30: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి సందర్శించారు. పాఠశాలలో వంట సామగ్రిని పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల స్నానాల కోసం గ్రీజర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మల్యాల, నవంబర్ 30: మండల కేంద్రంలోని కస్తూర్బాలో తరగతి గదులు, వసతి గృహంలో సదుపాయాలను ఎంపీడీవో స్వాతి, అధికారులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎంఈవో జయసింహారావు, ప్రత్యేకాధికారి స్రవంతి, తదితరులున్నారు.

కలెక్టర్‌కు వినతి

కొడిమ్యాల, నవంబర్ 30: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు మెరుగుపర్చాలని కలెక్టర్ సత్యప్రసాద్‌కు శనివారం ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు అక్కపల్లి రవీందర్ వినతి పత్రం అందజేశారు. కళాశాల భవనం పెచ్చులూడుతున్నాయని, ఓ వైపు ప్రహరీ లేకపోవడంతో పశువులు, కుక్కలు, పందులు చేరి కళాశాల మైదానం అపరిశుభ్రం చేస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కథలాపూర్, నవంబర్ 30: కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామం నుంచి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో మధుకర్ తెలిపారు. పోలీసు సిబ్బందితో కలిసి శనివారం పెట్రోలింగ్ చేస్తుండగా బొమ్మెన గ్రామ శివారులో ఓ ఆటోలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం కనిపించడంతో పట్టుకున్నామన్నారు. బియ్యం పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో మధుకర్ పేర్కొన్నారు.

కాపర్ వైర్లు చోరీ

కథలాపూర్, నవంబర్ 30: కథలాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ వరద కాలువకు పెట్టిన విద్యుత్ మోటర్ల కాపర్ వైర్లు దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు శనివారం తెలిపారు. గ్రామంలోని సుమారు 30 మంది రైతులకు చెందిన విద్యుత్ మోటర్ల కాపర్ వైర్లను దొంగలు కట్ చేసి ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు.

వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి, నవంబర్ 30: ధర్మపురి క్షేత్రంలో గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, శారద, వాసవీ మహిళా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మల్యాల, నవంబర్ 30: సర్వాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బాసోజీ గంగారాం ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. రంగారాం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నగేశ్, తిరుపతిగౌడ్, రత్నాకర్‌రెడ్డి, భీమయ్య, ఐలయ్య తదితరులున్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

మల్యాల, నవంబర్ 30: మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షల విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మంజుల, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన

జగిత్యాల, నవంబర్ 30: జిల్లాలో డిసెంబర్ ఒకటి నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బీ సత్యప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల, నవంబర్ 30: పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో స్వేచ్ఛ సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో సురేఖ మెటర్నిటీ దవాఖాన వైద్యుల సహకారంతో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు రాస భూమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సోమేశ్వర్ వైద్య సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాలల సింహ గర్జనకు తరలిరండి

మెట్‌పల్లి, నవంబర్ 30: సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో ఆదివారం మాలల సింహ గర్జన సభ నిర్వహిస్తున్నట్లు మాల సంఘం మెట్‌పల్లి పాత తాలుకా అధ్యక్షుడు లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాల కులస్తులు పెద్దసంఖ్యలో తరలి రావాలని కోరారు.

మైనార్టీ గురుకులంలో వసతుల పరిశీలన

మెట్‌పల్లి, నవంబర్ 30: మెట్‌పల్లి పట్టణ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాలను శనివారం ఆర్డీవో శ్రీనివాస్ సందర్శించారు. వంట గదితో పాటు సరుకులు నిలువ చేసే గది, విద్యార్థులు నిద్రించే గదులు, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇక్కడ ఎంఈవో చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జెట్టి లింగం, లింగారెడ్డి తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యమిస్తాం

మేడిపల్లి, నవంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యమిస్తామని మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ పేర్కొన్నారు. మేడిపల్లిలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం ఆయన ఎస్సీ వర్గీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు బంగారు దీపక్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చెప్యాల రాజేశ్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

జగిత్యాల, నవంబర్ 30: జిల్లా కేంద్రంలోని అర్బన్ గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. తరగతి గదులు, వసతులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్‌లో వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు వండిన వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ గురుకుల పాఠశాల వసతి గృహానికి సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అర్బన్ గురుకుల పాఠశాలను మరో చోటికి తరలించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానల్లో తనిఖీలు

కొడిమ్యాల, నవంబర్ 30: మండల కేంద్రంలోని వినాయక, బాలాజీ, సంరక్ష, ఆదిత్య దవాఖానల్లో శనివారం తనిఖీలు చేపట్టినట్లు జిల్లా మాతా శిశు సంక్షేమాధికారి జైపాల్‌రెడ్డి తెలిపారు. నిబంధనలు పాటించని ఆదిత్య, సంరక్ష దవాఖానలకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. దవాఖాన రిజిస్ట్రేషన్‌లో ఒక డాక్టర్ పేరు ఉండగా ప్రస్తుతం వేరే డాక్టర్లు విధులు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఫ్లెక్సీ ఏర్పాటు

కొడిమ్యాల, నవంబర్ 30: నల్లగొండ గ్రామంలో 239 బై ఏలో ఎకరం 7 గుంటల ప్రభుత్వ భూమిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు ఆర్ఐ కరుణాకర్ తెలిపారు. 2008లో ఇందిరమ్మ ఇండ్ల కోసం అప్పటి ప్రభుత్వం గ్రామానికి చెందిన సావనపల్లి శ్రీనివాస్ వద్ద వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు చెప్పారు ఈ భూమిని ఎవరైనా చదును చేసి, పంట వేసినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వయం ఉపాధి పథకాలపై అవగాహన

ఇబ్రహీంపట్నం, నవంబర్ 30: కోజన్‌కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఏఈవో రవీందర్ మాట్లాడుతూ, ఎస్సీ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి స్వయం ఉపాధి పథకాలు ఉపయోగపడుతాయన్నారు. ఎకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాకేశ్, రాణి, సీఈవో గణ